RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 163 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 06 మే 2025

# తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి



- మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణ
- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం
- ప్రపంచ వ్యాప్తంగా పాల్గొననున్న 116 దేశాలకు చెందిన యువతులు
- దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు
- అతిథులను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్న సీఎం

**అక్షర వేదం/హైదరాబాద్, మే 05:** తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కాబోతున్న మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు, అతిథులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్నారు. పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులందరూ వివరాలు 2లో



# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**అక్షర వేదం/కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 05:** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ వివరాలు 2లో

# తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు



**అక్షర వేదం/హైదరాబాద్, మే 05:** తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు. వివరాలు 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**అక్షర వేదం/సిద్దిపేట,మే5:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని వివరాలు 2లో




# ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**అక్షర వేదం/హైదరాబాద్,మే5:** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం వివరాలు 2లో

# గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

- బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు



**అక్షర వేదం/హైదరాబాద్, మే 05:** బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై వివరాలు 2లో

# మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

- రాష్ట్రాలకు కేంద్రం సూచన

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే5:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్రం సూచించింది.బుధవారం అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన చేసింది. స్వీయ రక్షణపై విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కల్పించాలని తెలిపింది.



## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు- సమాచారం అందుతోంది. ఈ భూకంప్రనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు- తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల



**అక్షర వేదం/వికారాబాద్,మే5:** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్దరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## గల్ఫ్‌లో ఉద్యోగం అంటూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కే టోకరా

**- కన్సల్టెన్సీపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**అక్షర వేదం/వేములవాడ,మే5:** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఓ మహిళ కాల్ చేసిన ఘటన హాట్ టాపిక్ గా మారింది. గల్ఫ్ లో మంచి ఆఫర్ ఉందంటూ ఎమ్మెల్యేకు ఓ కన్సల్టెన్సీ మహిళ ఫోన్ చేసింది. నువ్వు ఎవ్వరికి ఫోన్ చేశావో తెలుసా అంటూ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేతో మహిళ వాగ్వాదానికి దిగింది. మహిళ తీరుపై సదరు ఎమ్మెల్యే ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు లక్ష్మి మ్యాన్ పవర్ కన్సల్టెన్సీపై జగిత్యాల పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. కన్సల్టెన్సీ మహిళ దుబాయ్, మలేషియా, సింగపూర్ వంటి దేశాల్లో మంచి ఆఫర్స్ ఉన్నాయంటూ పలువురికి ఫోన్ కాల్స్ చేసినట్లు పోలీసులు తెలిపారు. లక్ష్మి మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఎలాంటి లైసెన్స్ లేకుండానే విదేశీ బ్రోకరేజీ కన్సల్టెన్సీగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆఫీస్ సీజ్ చేసి, లక్ష్మి మ్యాన్ పవర్ కన్సల్టెన్సీపై కేసు నమోదు చేశారు.



## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్‌వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమానికి వచ్చే విదేశీ అతిథులు బస చేసే హెూటళ్లతో పాటు హైదరాబాద్‌లో వారు పర్యటించనున్న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ తెలంగాణ తల్లి వంటి ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. వారికి అవసరమైన రవాణా, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలన్నారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం రాకూడదన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలన్నారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హెూర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలన్నారు. ఈ సమీక్షాలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

(మొదటి పేజీ తరువాయి)

రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు- చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్ఫాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింని అన్నారు. ఈఈఒ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. ఆర్టీసి పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసి కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలసిందే. ఆర్టీసి పరిరక్షణ, విలీన పక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో జీవిస్తున్నారని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందిన వారు కూడు, గుడ్డ, గూడు లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు.

## జిడికె ఓసీ 5 ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడి దుర్మరణం





**అక్షరవేదం, గోదావరిఖని: మే05:** సింగరేణి ఆర్జీ 1 ఏరియా పరిధిలోని జిడికె ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్ట్ లో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో వికాస్ యాదవ్ (40) అనే కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం చెందాడు. గుట్కా ఎక్కువగా నమిలే ఇతను లారీ డోర్ తీసి దానిని ఊంచడానికి కిందకు వంగగా, అదుపు తప్పి కిందపడ్డాడు. అదే సమయంలో కిందపడ్డ అతనిపైనుంచి లారీ వెనక టైర్లు వెళ్ళగా వికాస్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

## మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/దేవరకద్ర:** మూసాపేట్ మండల కేంద్రంలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ విద్యావతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆమె భౌతిక దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ వనపర్తి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ బాలు నరసింహులు ఎంపీటీసీ సిజి గోవర్ధన్ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ మాజీ ఎంపీపీ కృష్ణయ్య తిరుపతయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ముషీరాబాద్ కేర్ హాస్పిటల్లో ఉచిత ఆస్థమా పరీక్షలు



**హైదరాబాద్, మే 05 (అక్షర వేదం) :** ప్రపంచ ఆస్థమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 6న ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ లో 'ప్రతి క్షణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోండి' పేరుతో ఉచిత ఆస్థమా అవగాహన, స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.భారతి తెలిపారు. సీనియర్ శ్వాసకోశ నిపుణుడు డా.సయ్యద్ అబ్దుల్ అలీంతో కలసి ఆమె మాట్లాడుతూ ఆస్థమా కారణాలు, గుర్తింపు, చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చిన్నారెడ్డితో కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా భేటీ

**అక్షర వేదం/వనపర్తి:** కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టీ.పీ.సీ.సీ. క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్బర్ బాషా ని శాలువాతో సన్మానం చేసిన చిన్నారెడ్డి . కర్ణాటక రాష్ట్రంలో పర్యటించాలని చిన్నారెడ్డి ని ఆహ్వానించిన అక్బర్ బాషా



## సన్న వడ్లు కొనుగోలు చేయాలని పెద్దపల్లిలో బిజెపి శ్రేణుల ధర్నా



**అక్షర వేదం/పెద్దపల్లి:** బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శాసనసభ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ, మండల శాఖ ల ఆధ్వర్యంలో సోమవారం రోజున పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది.బిజెపి నాయకులు మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను ప్రారంభం చేసి నెల రోజులు గడిచి నా ఇప్పటికీ ప్రభుత్వం సన్నబడ్లు కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.అలాగే సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు.అలాగే ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పెద్దపల్లి నియోజకవర్గం లో దాదాపు 1700 ఎకరాల పంటలను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తా నని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదు.ఈ సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోజు వచ్చే మబ్బులకు, గాలులకు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నార నీ తక్షణమే ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయాలని 500 బోనస్ కూడా వెంటనే ప్రకటించాలని లేనియెడల రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎంత పెద్ద ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉందని బిజెపి శ్రేణులు అన్నారు.పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరారపు పర్వతాలు సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ ,తిరుపతి రాజం మహేత కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ పడాల శ్రీధర్ ఆ దేపు రమేష్ గుడ్ల సతీష్ చొప్పరి కృష్ణ కోతుల సంజీవ్ శ్రీధర్ రెడ్డి మామిడి ఉమేష్ వేణు కనుకుంట్ల స్వామి బుర్ర సదానందం శివం సతీష్ శివయ్య పోగుల రాజు కందుల రాజేందర్ మధుకర్ శివ సాయి అంజి ముక్కెర కుమార్ వేల్పుల శ్రీనివాస్ ఆదర్శ్ రమేష్ శ్రీనివాస్ తిరుపతి శివ హర్ష దిలీప్ అజయ్ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించండి: కె సునిల్

- సింగరేణి రామగుండం ఒసిపి 5 పీసీ పటేల్ ఓ బి కంపెనీలో చనిపోయిన కాంట్రాక్టు కార్మికుని మృతిపై వెంటనే విచారణ జరిపించాలని ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్ డిమాండ్



**అక్షరవేదం/గోదావరిఖని: మే 05:** ఆర్జీ1 పరిధి లోని ఓసిపి5 పీసీ పటేల్ కంపెనీ సూపర్వైజర్ వికాస్ దుర్మరణం పై వెంటనే విచారణ జరిపించాలని సోమవారం ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ప్రభుత్వాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఓబి కంపెనీ వారు కాంట్రాక్ట్ కార్మికుల మరణాలను తప్పుదోవ పట్టించి తప్పించుకునే ప్రయత్నం ఓబి కాంట్రాక్టర్లకు అలవాటుగా ఆనవాయితీగా ఉంటుందని ఈ దుర్మరణం పై పూర్తి సమగ్ర విచారణ చేపట్టాలని కడారి సునీల్ ప్రభుత్వ యంత్రాంగాని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబాన్ని బీహార్ నుంచి రప్పించి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా కార్మికుల సమక్షంలో ఇప్పించాలని డిమాండ్ చేశారు లేనిచో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## మొగిలిచర్ల అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించిన చల్లా ధర్మారెడ్డి

- బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్
- భారీ అగ్ని ప్రమాదం జరిగిన ఇప్పటి వరకు స్పందించని వ్యవసాయ అధికారులు



**అక్షర వేదం/హనుమకొండ :** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచెర్ల శివారులో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఉదయం సందర్శించారు.ఈ సందర్భంగా అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న చేలు,ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి ఓదార్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..ప్రమాదవశాత్తూ జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురి రైతులకు చెందిన మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతయ్యాయి.సుమారు 40 ఎకరాలకు మంటలు విస్తరించి రూ.20లక్షల విలువచేసే పంట బూడిద అయిందన్నారు.ఆరుగాలం కష్టం చేస్తే చేతికి వచ్చిన పంట కళ్ళముందే బుగ్గిపాలవుతే ఆ రైతు పరిస్థితి ఎలా ఉంటుందో ఈ ప్రభుత్వం ఆలోచించాలి. ఈ ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తే నేడు ఈ రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు.ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.ఇంత పెద్ద అగ్నిప్రమాదం జరిగితే ఇంతవరకు వ్యవసాయం అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించలేదని రైతులు వాపోతున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటనలకు తావులేదని అన్నారు.రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కల్లువతెరిచి అగ్నిప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలు వివరాలు సేకరించి ఆ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాసుల ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**అక్షర వేదం/కోరుట్ల మే 5:** మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన మాసుల ప్రవీణ్ తండ్రి లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా సోమవా రం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తె లియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏర్పాట్లు ముమ్మరం



**అక్షర వేదం/కాళేశ్వరం: మే 5:** సరస్వతి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు కాళేశ్వరం లో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగు తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం కాళేశ్వరంలోవిఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, శాశ్వత మరియు తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, టెంట్ సిటీ, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు పనులను అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పనకు చేపట్టిన పనులు ఈ నెల 10 వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి సరస్వతి తల్లి విగ్రహం ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. విఐపి ఘాట్ వద్ద తోరణ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సరస్వతీ ఘాట్, గోదావరి ఘాట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్టాళ్లు, మంచినీరు, భక్తులు బట్టలు మార్చు గదులు, గోదావరి హారతి పనులు టైం లో పూర్తి చేయాలని ఆదేశించారు. తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతుందని, నీళ్లు, బుల్డోజర్ ద్వారా చదును చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, దేవాదాయ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్యాధికారి, డా మధుసూదన్, ఆర్టీసీ డిఎం ఇందు,తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, దేవాలయ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు సమస్యలు పరిష్కారానికి అధికారుల వ్యూహం



**అక్షర వేదం/భూపాల పల్లి : మే 5 :** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణికి వచ్చిన ప్రజల దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని అధికారులు జాప్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశేష దాసుల రథోత్సవం



**అక్షర వేదం/మల్దకల్ మే5:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ లో కొలువైన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం మధ్యారాదన సందర్భంగా అవమాన హోమం నిర్వహించారు. శ్రీ శేషదాసుల ఉత్సవ విగ్రహం తో రథోత్సవాన్ని వందలాది భక్తుల మధ్య నిర్వహించారు. దేవాలయం నుండి శేషదాసుల కట్ట వరకు నిర్వహించి అనంతరం వేద పండితులు మంత్రాలయం రాఘవేంద్ర చారి, పవమానాచారి, బెంగళూరు గురు ప్రసాద్ చారి, హైదరాబాద్ జయ రామాచారి, శశాంకదాస్ లు పురాణ ప్రవచనాలు వినిపించారు. అనంతరం వెంకోబరావు కుమారుడు వరదెంద్ర సంగీత కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు శేషగిరిరావు, దీరేంద్ర దాస్, రాఘవేంద్ర దాస్, విష్ణు ,శశాంక, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, భీమసేన చారి, చాగాపురం ప్రదీప్, మోహన్ రావు,రమేష్, గిరి రావు, మధుసూదన్ రావు, బాబురావు, మనోహర్ రావు, సీతారామరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన తోటి విలేఖరికి చేయూతనిచ్చిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్

**అక్షర వేదం/కోరుట్ల మే 5:** టీయూడబ్ల్యూజే (ఐ జె యు) ప్రిం ట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ స భ్యుడైన దాసం శ్రీనివాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తూ మూడు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది.తోటి ప్రెస్ క్లబ్ సభ్యుడు అయినా దాసం శ్రీనివాస్ కు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చే స్తూ వారి కుటుంబానికి టియు డ బ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడి యా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయం అందజేయడం జ రిగింది.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీ డియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీ మ్,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉపాధ్యక్షులు జంగం విజయ్,సా జిద్ పాషా, జాయింట్ సెక్రెటరీ ఫిం జరి శివ,పుంద్ర శశికాంత్ రెడ్డి,కోశా ధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కా ర్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రో జ్ ,పోనగాని మహేందర్,ఆదిల్ పా షా,భాషెట్టి హరీష్, ఎండి సోహెల్,, ముత్యాల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు

# స్వార్థం వీడితేనే సమాజంలో గుర్తింపు

**● హెూం గార్డ్ రామచంద్రంను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు**



**అక్షర వేదం/రాయికల్ మే 05:** రాయికల్ పట్టణానికి చెందిన ధ్యావనపల్లి రామచంద్రం గత 34 సంవత్సరాలుగా రాయికల్ పోలిష్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వహించి,ఇటీవల పదవి విరమణ పొందారు.కాగా ఆయన మండల ప్రజలకు,పోలిష్ శాఖకు,పాత్రికేయులకు మధ్య సమన్వయ కర్తగా పనిచేసి అందించిన సేవలను గుర్తించి రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు రామచంద్రం ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ హెూం గార్డ్ రామచంద్రం పోలిష్ శాఖ లో నిస్వార్థంగా,నిబద్ధతతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వార్థం వీడితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.సమాజ హితం కోరే రామచంద్రం రానున్న రోజుల్లో సైతం ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్ మాట్లాడుతూ రామచంద్రం వృత్తి పట్ల నిబద్ధత తో పని చేయడం వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్,రసూల్ లు మాట్లాడుతూ రామచంద్రం ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో వృత్తి పట్ల క్రమశిక్షణతో,ప్రజల పట్ల,పాత్రికేయ రంగం పట్ల గౌరవం గా సంబంధాలు కొనసాగించడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించారని అన్నారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు హెూంగార్డు రామచంద్రం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్,నాగమల్ల శ్రీకర్,సింగనీ శ్యాం సుందర్,గంగాదరి సురేష్, వాసం లింబాద్రి, ఎద్దండి ముత్యపు రాజు రెడ్డి,పాత్రికేయులు ఇమ్మడి విజయ్,వై.కిరణ్ రావు,మాణిక్యం గంగాధర్,మహేష్,రాజేష్,కళ్యాణ్,సంజీవ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు





**అక్షర వేదం/రాయికల్ మే 05:** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొలాస శాస్త్రవేత్తలు దత్తత గ్రామమైన అల్లీపూర్ రైతులకు వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రవి మాట్లాడుతూ అవసరం లేకుండా పురుగు మందులను వాడొద్దని తెలిపారు రెండు మూడు రకాల రసాయన పురుగు మందులను పంటకు ఒకేసారి స్ప్రే పంపులో కలుపుకొని పిచికారి చేయవద్దని అన్నారు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలని కోరారు రైతులు వారి గట్లపై పండ్ల చెట్లు మరియు వివిధ రకాల చెట్లను పెంచుకున్నట్లయితే అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని యూరియా వాడకాన్ని తగ్గించుకొని పెట్టుబడి ఖర్చును తగ్గించుకోవాలని అన్నారు పంట మార్పిడి చేసినట్లయితే భూసారం పెరిగి అధిగ దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు సాగునీటిని ఆదా చేసుకొని భావితరాలకు కాపాడాలని సూచించారు శాస్త్రవేత్త బి శ్రీనివాస్ మాట్లాడుతూప్రతి రైతు విత్తనాలను వారి యొక్క పొలంలో నుంచే తీసుకోవాలని అలా తీసుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని అన్నారు రైతులు పురుగుల మందు విత్తనాలు తీసుకున్న సమయంలో రసీదును భద్రపరచుకోవాలని పంట నష్టం జరిగినట్టయితే రసీదు ద్వారా నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉంటుందని అన్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించిన మేరకే రసాయనిక ఎరువులను వాడాలని అన్నారు మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూరైతులు వరి మొక్కజొన్న ఇతరత్రా కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు భూదార్ కార్డు కొరకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు ఫాక్స్ చైర్మన్ రాజలింగం మాట్లాడుతూసేంద్రీయ పద్ధతిలో పండించుకోవాలని సేంద్రియ పద్ధతిలో రైతులు పంటలు వివిధ రకాల కూరగాయలు పండించుకొని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు సమావేశ అనంతరం శాస్త్రవేత్తలు రైతులు కలిసి రైతు వేదిక ముందర మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ రాజలింగం, వ్యవసాయ విస్తరణ అధికారి సృజన ,ఎఫ్ఈఓ అధ్యక్షుడు అత్తినేని శంకర్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఎఫ్ ఈ ఓ డైరెక్టర్లు అత్తినేని రాజన్న, బొజ్జ దేవేందర్ రావు, ఓరుగంటి రాజలింగం, ఎంబారి వెంకట్ రెడ్డి, పుప్పాల రాజారెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "డిగ్రీ" అడ్మిషన్‌లు ప్రారంభం



**అక్షర వేదం/కోరుట్ల మే 5:** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ,విద్యార్థులు డిగ్రీ కోర్సులో చేరటానికి దోస్త్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య సోమవారం రోజున విలేకరులకు పంపిన ఒక ప్రకట నలో విజ్ఞప్తి చేశారు.ఇంటర్మీడియెట్, వొకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు బీ.ఏ మరి యు బీ.కాం ( కంప్యూ టర్స్) ప్రథమ సంవత్సరం కోర్సులలో "దోస్త్" ద్వారా అడ్మిషన్ చేసుకోవచ్చని, అందుకోసం రిజిస్ట్రేషన్ ను ఉచితంగా చేస్తామని అన్నారు.ఆధార్ కార్డు మరి యు దానికి లింక్ చేసిన ఫోన్ నెంబర్ గ ల ఫోన్ ను తమ వెంట తెచ్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.అదే విధంగా పదవతరగతి మార్కుల జాబితా,ఇంటర్ హాల్ టికెట్, కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఒక ఫోటో,విద్యార్థి సంతకం చేసిన పేపర్ మొదలగు వాటిని తీసుకురావాలని ఆయన కోరారు.మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌక ర్యాలు ఉన్నాయని,వెంటనే కళాశాలలో అడ్మిషన్లు చేసుకోవాలని ఆయన హిత వు పలికారు.ఇతర సమాచారం కోసం ప్రతీ రోజూ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటామని,అదే విధంగా 94401 42 069, 99511 18565బీ 91820 14 088బీ 94913 24066 లలో ఫోన్ నెం బర్ లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విలేకరులకు పంపిన ప్రకటనలో విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

# గవర్నర్‌ను కలిసిన బీసీ నేతలు....

**● బీసీ బిల్లు పై కృతజ్ఞతలు తెలిపిన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**



**అక్షర వేదం,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించినందుకు రాష్ట్ర గవర్నర్ కు బీసీ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా కేంద్రంతో మాట్లాడాలని బీసీ నేతలు గవర్నర్ ను కోరారు. ఈ మేరకు సోమవారం బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి, బాలగౌని బాలరాజు గౌడ్, మణి మంజరి సాగర్, కుల్కచర్ల శ్రీనివాస్ రాజ్ భవన్ వెళ్ళి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిశారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేస్తామన్న ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా తెలంగాణలో చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్ట రూపం తీసుకురావాలని కోరారు. బీసీల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును రాష్ట్ర గవర్నర్ ఎలాంటి సవరణలు లేకుండా యధావిధిగా ఆమోదించి రాష్ట్రపతికి పంపడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యమంత్రి కులగన జరిపించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి ఢిల్లీకి పంపిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ను కలిసిన వారిలో తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మ, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నమ్మినోళ్లను నట్టేట ముంచిన మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే



**అక్షర వేదం/మంథని:** మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మేలు చేస్తాడని నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు – వాస్తవాలపై చర్చాకార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్ట్‌షాప్‌లను తొలగిస్తామని, నాలుగు వేల పించన్, మహిళలకు రూ.2500, కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాహకులు పరిహారం ఇప్పించేలా మానీఫెస్టో తయారు చేసి అమలు చేస్తామని ప్రజలను నమ్మించి వంచించాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాక ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సాగునీటికి కొదువ లేకుండా బీడు భూములను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బరాజ్‌లో ఒక్క పిల్లర్ కుంగితే దాన్ని సాకుగా చూపి ఈ ప్రాంతంలోని పంటలను ఎండబెడుతున్నారని ఆయన అన్నారు. నిత్యం ముఖ్యమంత్రి పక్కనే కూర్చుంటూ మంత్రి ఏం చెప్పినా చెస్తానని సీఎం చెప్తున్నా ఈ నియోకవర్గ ప్రజల సమస్యలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే మంథని నియోజకవర్గ ప్రజల వాడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని చెప్పి ఈనాడు పంటలు సాగు చేసే భూములను లాక్కుని కాలువలు తవ్వుతున్నారని, మంచి దిగుబడి ఇచ్చే పంటలను కాదని తాము పంటలు సాగు చేసుకోవాంటూ పోలీసులతో హూకూం జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్న కాళేశ్వరం భూసేకరణ ఆపివేసి గ్రామసభల ద్వారా పరిశీలన చేసి పనులు చేయాలని ఆయన హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం పై ప్రజలు గమనించి ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే లు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, కోరుకంటీ చందర్, దుర్గం చిన్నయ్య మాజీ జడ్పీ చైర్ పర్సన్లు దావ వసంత, జక్కు శ్రీ హర్షిణీ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి**

**అక్షర వేదం/వనపర్తి:** గోపాల్ పేట్ మండల జయన్న తిరుమలాపురం గ్రామం నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సు (పైలెట్ ప్రాజెక్టు) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రెవిన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారుభారతదేశంలో భూ పంపిణీ కార్యక్రమం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో అమలు చేశారని గుర్తు చేశారు. అందుకే ఈనాటి వరకు దేశ ప్రజలు ఇందిరా గాంధీ ని గుర్తుపెట్టుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం జరిగిందని అన్నారు.పాస్ పుస్తకంలో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు ధరణిలో ఎలాంటి అవకాశం ఉండేది కాదని తెలిపారు.అధికారులు తప్పు చేస్తే చేసిన తప్పును సరిదిద్దేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు .రైతుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూభారత్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు . అదే భూ భారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు, ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ అక్కడ కూడా న్యాయం జరగకుంటే సి.సి ఎల్. ఏ లేదా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసుకునే అవకాశం భూ భారతి లో కల్పించడం జరిగింది వివరించారుభూమి రిజిస్ట్రేషన్ చేయిస్తే ముందుగా సర్వే చేయించి భూమి పట్టాను పాస్ పుస్తకంలో ముద్రించడం జరుగుతుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా భూ సమస్యలను పరిశీలించి రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు .రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్ పేట్ తాసిల్దార్ తిలక్ రెడ్డి,గోపాల్ పేట్ స్పెషల్ ఆఫీసర్ రాజు, మండల్ రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాల విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 574 సాధించిన విద్యార్థి గట్టు మండలం పరిధిలోని చాగదోని గ్రామానికి చెందిన చరణ్ మార్క్ ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఇలాగే భవిష్యత్తులో మంచిగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు, మీ గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, తిమ్మప్ప, శంకరప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 53 ఫిర్యాదులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన విద్యార్థులు



**అక్షర వేదం/రాయికల్ మే 05:** రాయికల్ మండల కేంద్రంలోని అయోధ్య కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన చంద్రకళ 969 మార్కులు,బొంత సాత్విక 558 మార్కులు జంగ సాహిత్య 540 మార్కులు వచ్చిన విద్యార్థులను స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, జిల్లా విద్యాధికారి రాము, జి సి డి వో అనుపమ అభినందించడం జరిగింది. విద్యార్థినిలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, రివిజన్ టెస్ట్ ల నిర్వహణ, క్రమం తప్పకుండా తల్లిదండ్రుల సమావేశాల వలన ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శోభారాణి తో పాటు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# ఆర్టీసి జెఏసి చైర్మెన్ ఏకగ్రీవ నియామకం

**అక్షర వేదం/మంథని:మే 5:** మంథని బస్ డిపో ఆర్టీసి జెఏసి చైర్మన్‌గా వి.ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంథని జేఏస్సి చైర్మన్‌గా ఐలయ్య,కన్వీనర్ గా కెకె రెడ్డి,కో చైర్మన్ ఎడ్ల రమేష్‌కో కన్వీనర్ ల్‌గా ఎస్ సదయ్య,కృష్ణ,జనార్దన్,జేడి నాయక్,ఇంతియాజ్ ఎం.ప్రభాకర్,మీడియా కన్వీనర్ ఎండి మునీర్,ప్రచార కార్యదర్శులు కె రాజు, బి గోపాల్, కుమార్ లు ఎన్నికయ్యారు..



# తుపాకులు వీడి జనజీవన స్రవంతిలో కలవండి..

- కేంద్ర మంత్రి బండి సంజయ్ నక్సలైట్ల కు సూచన
- కేంద్రం కులగణన చేస్తానంటే కాంగ్రెస్ జర్నించుకోలేక పోతుంది



**అక్షరవేదం, గోదావరిఖని: మే 05:** కేంద్ర మంత్రులు సోమవారం అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన జాతీయ రోడ్డు ప్రారంభోత్సవానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రామగుండం ఎన్టిపిసి జ్యోతిభవన్లో ఆగి కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కుల గణన జన గణన చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ ఉలిక్కి పడుతోందని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణ చేపట్టామని అబద్ధపు ప్రచారాలు చేస్తుందని కాంగ్రెస్ చేసింది సర్వే మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు అందరికీ సమాన ప్రతిఫలాలు దక్కాలంటే ఒక్క కేంద్ర ప్రభుత్వం బిజెపితోనే సాధ్యమని రాష్ట్రంలో చేపట్టిన కులగరణ సర్వేలో బీసీలకు అన్యాయం చేసే విధంగా బీసీలను తక్కువ చూపించారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రజల్లో నెలకొందని రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం తప్పదని తెలిపారు. అలాగే నక్సలైట్లు గిరిజన ఆదివాసీలను అక్రమంగా పొట్టన పెట్టుకున్నారని గతంలో ప్రజలను, ప్రజాప్రతినిధులను హత్యలు చేశారని, అడవిని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని తుపాకులను నమ్ముకుంటే తుపాకులతోనే నశించిపోతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను ఎదుర్కోవాలి తప్ప అడవిలో తుపాకీ బట్టి తుపాకీ నీడన ప్రజారాజ్యం సాధ్యం కాదని గుర్తు చేశారు. అంతకుముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్ర సంజీవ్, రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, నాయకులు బల్మూరి వనిత, హనుమంతు గౌడ్, కోమల మహేష్, క్యాతం వెంకటరమణ, సోమవారం లావణ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కపుల్స్..!

- మరణానంతరం అవయవదానంకు అంగీకారం
- భార్య పుట్టిన రోజున భర్త నిర్ణయం
- భర్తతోపాటు భార్య కూడా అంగీకారం
- దంపతులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం



**అక్షరవేదం, గోదావరిఖని: మే05:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన దంపతులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. భార్య పుట్టిన రోజున భర్త అవయవదానం చేస్తానని ముందుకురాగా, భార్య కూడా భర్త స్ఫూర్తితో అవయవ దానం చేయడానికి అంగీకారం తెలిపారు. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బొమ్మక సత్యానంద్, రజిత దంపతులు సోమవారం గొప్ప నిర్ణయాన్ని ప్రకటించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో ఐటీఐ ఇన్స్ట్రక్టర్ గా సత్యానంద్ విధులు నిర్వహిస్తున్నారు. అతని భార్య రజిత పుట్టిన రోజు సందర్భంగా, తన మరణానంతరం నేత్ర, అవయవాలను దానం చేస్తానని ముందుకు రాగా, భర్త నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకున్న రజిత కూడా నేత్ర, అవయవ దానం చేస్తానని అంగీకరించారం. ఈ సందర్భంగా సోమవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దంపతులిద్దరూ అంగీకారపత్రాలను, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసుకు అందజేశారు. అనంతరం దంపతుల నిర్ణయాన్ని వాసుతోపాటు ఫౌండేషన్ ప్రతినిధి తాడబోయిన రాములు అభినందించి, ఫౌండేషన్ ద్వారా దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. దంపతులు తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని వారు కొనియాడారు. మరణానంతరం నేత్రాలు, అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు బోళ్ల చంద్రశేఖర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ లక్ష్మణరావు, మంద శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, దంపతులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ తదితరులు అభినందించారు.

# ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వచ్చిన పిర్యాదులలో చీటింగ్ కు సంబంధించి -02 పిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -01 పిర్యాదు.గడ్డివాము కు నిప్పు అంటుకోవడం పై అనుమానాలు ఉన్నాయని -01ఇతర అంశాలకు సంబంధించి - 04

# నగర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల సర్వే చేపట్టిన ఆప్

- నివేదికను హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డికి అందజేత
- ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలను మెరుగుపర్చాలి
- ప్రభుత్వానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్



**హైదరాబాద్, మే 05 (అక్షర వేదం) :** గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తమ క్షేత్రస్థాయి కార్యకర్తలు, యువ నాయకులతో కలిసి నగర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టింది. ఈ సర్వే ఆధారంగా సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ నాయకులు హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల సర్వే నివేదికను హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ జి.ముకుంద రెడ్డికి అందజేశారు. ఫిలింనగర్ రౌండ్ టేబుల్ గవర్నమెంట్ హై స్కూల్, హిమాయత్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్లో విరిగిపోయిన, అపరిశుభ్రమైన మరుగుదొడ్ల వల్ల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది చాలా బాధాకరమని తెలిపారు. 1000 మందికి పైగా చదువుతున్న ఇలాంటి ఎన్నో బడులలో కేవలం ఒకటి లేదా ఇద్దరు ఆయమ్మలు ఉండటం వలన మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచలేకపోతున్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లల సంఖ్య అనుగుణంగా ఆయమ్మలను నియమించుకునేందుకు స్కూల్ మెయిన్టెనెన్స్ ఫండ్ ను పెంచి హెడ్మాస్టర్లకు అందజేయాలని కోరారు. వేసవి సెలవులు ముగిసి మళ్లీ తరగతులు జూన్ 12 మొదలయ్యేలోపు డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత సర్వే నిర్వహించి అందులో తరగతి గదులు, విరిగిన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, ఆటస్థలం పరిస్థితి మొదలైన లోపాలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అయమ్మల సంఖ్యను 150 మంది విద్యార్థులకు కనీసం 1కి పెంచాలన్నారు. పాఠశాలలో ఉన్న అన్ని సీసీటీవీల పని స్థితిని పరిశీలించి, అవసరమైన చోట కొత్త కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు పాఠశాల ప్రాంగణాన్ని రాత్రిపూట చట్టవిరుద్ధంగా ఉపయోగించకుండా నిరోధించడానికి పాఠశాలల వద్ద రాత్రి భద్రతా గార్డును నియమించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఆక్రమణలను, ప్రవేశద్వారంలో ఉన్న అడ్డంకులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ సెంట్రల్ జోనల్ సభ్యులు విజయ మల్లంగి, జావిద్ షరీఫ్, బాబూలాల్ పవర్, సుధారాణి, షాబాజ్, లేయాకత్, అజీం బెగ్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల కలేనా..?

- అటుకెక్కిన హామీలు
- ప్రభుత్వాలు మారినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- ఉన్నత విద్యకు దూరమవుతున్న మండల విద్యార్థులు
- అమ్మాయిలు ఇంటర్ చదివి.. ఇంటికే పరిమితం



**అక్షర వేదం/రాయికల్ మే 05:** ఎన్నో ఉద్యమాలు..మరెన్నో అర్జీలు..ఏళ్ల నాటి కల నెరవేరింది అనుకునే లోపే ఆదిలోనే ఆగిపోయిన రాయికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మండల విద్యార్థులకు కలగానే మిగిలిపోయింది. ఎన్నికల ముందు పర్యటనలకు వచ్చిన ప్రజాప్రతినిధులకు అదేపనిగా అర్జీలు పెట్టడం..వాళ్లు హామీలు ఇవ్వడం ప్రభుత్వం ఏర్పడటం హామీలు అటుకెక్కడం..అంతే ఇక మళ్లీ ఆ కళాశాల ఊసే లేకుండా పోయింది. గత ప్రభుత్వం రెండవసారి ఏర్పడిన తర్వాత మండల యువత, కళాశాల సాధన సమితి, స్థానిక నాయకుల పోరాటంతో డిగ్రీ కళాశాల మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం కోరుట్ల ప్రిన్సిపాల్ ని ఇంచార్జ్ గా, ఒక అటెండర్ ను మాత్రమే నియమించింది. ముప్పై మంది కి పైగా విద్యార్థులు అడ్మిషన్ అయినప్పటికీ లెక్చరర్ లు లేకపోవడం, ప్రిన్సిపాల్ ఇంచార్జ్ కావడంతో ఆదిలోనే ఆగిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన వేంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో నూతన మార్పులు చేపట్టడంతో మళ్ళీ రాయికల్ పట్టణ పరిసర ప్రజలకు ఆశలు చిగురించాయి. కాని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పై కనీస ప్రస్తావన తీయకపోవడంతో అధికారులు కూడా పట్టిపట నట్లు వ్యవహరిస్తున్నారు. దింతో వందలాది విద్యార్థులు దూర ప్రాంతాలైన కోరుట్ల, జగిత్యాల, మెట్ పల్లి కళాశాల వైపు పరుగులెడుతున్నారు. స్థానికంగా డిగ్రీ వెసులుబాటు లేకపోవడంతో తల్లిదండ్రులు అమ్మాయి లను ఇంటర్ చదివించి అంతటితో ఆపివేస్తున్నారు. అమ్మాయి ల విద్యా భవిష్యత్తు ఇంటర్ చదివి ఇంటికే పరమితమవుతోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ప్రభుత్వం స్పందించి ఈ విద్యాసంవత్సరంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. లేని యెడల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల యువత, విద్యావేత్తలు పెద్ద ఎత్తున ఉద్యమం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిస్తుందో లేదో వేచి చూడాలి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**అక్షర వేదం /వనపర్తి :**గోపాల్ పేట్ మండల్ జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి అనారోగ్యం కారణంగా ఆసుపత్రి కి అయిన ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేసుకోగా 60,000/- రూపాయల చెక్కును చిన్నారెడ్డి అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీజనరల్ సెక్రెటరీ జిల్లెలప్రవీణ్ కుమార్, రెడ్డి,బాలేశ్వర్, పర్వతాలు పాల్గొన్నారు.





# రక్తదానం 49 సార్లు చేసిన మురళి కృష్ణకు అభినందనలు తెలియజేసిన సతీష్ యాదవ్

**అక్షర వేదం/వనపర్తి :** 49 వ సారి రక్తదానం చేస్తున్న పి ఈ టి మురళీకృష్ణ కు ఘనంగా సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.ప్రజలకు అత్యవసరమైన సేవలలో ఒకటైన రక్తం ఇది ఒకరు తయారు చేసేది కాదు ఒకరూ ఇస్తేనే వస్తుంది అలాంటిది 49 సార్లు ఇచ్చి 49 మందిని రక్షించిన మురళీకృష్ణ సమాజానికి ఎంతో సేవ చేశాడని, రక్తదానం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని కొత్త రక్తం వచ్చి మన ఆరోగ్యం బాగుపడుతుందని కనుక ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆపదలో ఉన్న వ్యక్తులకు ఉపయోగపడి జీవితాంతం రుణపడి ఉంటారని, రక్తదానం చేయాలని మురళి కృష్ణలాంటి వారిని ప్రోత్సహించి ఆపదలో ఉన్న ప్రజలను కాపాడాలని ఐక్యవేదిక తరపున విన్నవించుకుంటున్నామని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎం ఈఓ ధర్మారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు అహ్మద్, ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు గౌనికాడి యాదయ్య, కురుమూర్తి,శివకుమార్, పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి గిరిజా ప్రయదర్శినికి నివాళులు అర్పించిన మెట్ పల్లి బార్ అసోసియేషన్



**అక్షర వేదం/కోరుట్ల మే 5:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రయదర్శిని ఆకస్మిక మృతి పట్ల సోమ వారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్బంగా సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తాను మంథని జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసినప్పుడు కరీంనగర్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జిగా వున్నా ప్రియదర్శిని అందించిన సహకారం,ప్రోత్సాహం మరువలేనిది అన్నారు.ఆమె ఆకస్మిక మృతి జీర్ణం చేసు కోలేకపోతున్నామనీ ఈ సందర్భంగా కు టుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్య క్తం చేసారు.మెట్ పల్లి సబ్ కోర్టు ఏర్పా టు లో కూడా ఆమె పాత్ర అమోఘం అ ని మేదం చొరవ చూపకుంటే ఇప్పటికీ మెట్ పల్లి స బ్ కోర్టు ఏర్పాటు అయ్యుం డేది కా దని మాజీ బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు గడ్డం శంకర్ రెడ్డి గుర్తు చేసా రు. ఆమె చేసిన సేవల గూర్చి సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు,వెంకట నర్సయ్య,వెంకట స్వామిలు వివరించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసు నూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రా జశేఖర్,గజేల్లి రామ్ దాస్,పడిగేలా శ్రీని వాస్,యుద్ధవీర్, బర్ల లక్ష్మణ్, సోమ భూ మేశ్వర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# గనిపై అంబులెన్స్ సౌకర్యం కల్పించండి: టిబిజికెఎస్

**అక్షరవేదం, గోదావరిఖని: మే 05:** ఆర్జీ1, జిడికె11 ఇంక్లైన్ గని పై టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో సోమవారం 24 గంటలు అత్యవసర సేవలకు అంబులెన్స్ ను వెంటనే గనిపై ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు ఎవరైనా గనిలో అస్వస్థతకు గురైనప్పుడు, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే హాస్పటల్ కు చేరవేయలేక అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడడం జరుగుతుందని, బాదితుడిని 30నిమిషాలు ఆలస్యంగా హాస్పిటల్ కి తరలించడం ద్వారా సరైన సమయంలో బాధితునికి చికిత్స చేయలేకపోతున్నారని అన్నారు. చికిత్స అందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గనిపై ఏర్పాటు చేసి మూడు షిఫ్టులలో అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మోదంపల్లి రాజేశం, పల్లె సురేందర్, చంద్రు శ్రీనివాస్, అంబటి శ్రీనివాస్, ఆకారపు వంశీ, మీనుగు సురేష్, మాదాసు శ్రావణ్, కోటిలింగం మహేష్ తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**అక్షర వేదం/హనుమకొండ, మే 5 :** జఫర్ గడ్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి కౌసల్య మృతి చెందడంతో.., ఈ విషయం తెలుసుకుని, సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పార్థివాదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానించిన గౌడ నేతలు



**అక్షర వేదం/హనుమకొండ, మే 5:** హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు ఇల్లంద గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు గ్రామం లోని ఈ నెల 12న జరిగే శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి రావాలని ప్రత్యేక ఆహ్వాన పత్రిక ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కి అందజేశారు. గౌడ సంఘ కుల పెద్ద మనుషులు సమ్మెట సూర్యనారాయణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సట్ల సూర్యనారాయణ గౌడ్, గౌడ సంఘ డైరెక్టర్ కత్తి వేణు గౌడ్, వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

**అక్షర వేదం/హనుమకొండ, మే 5 :**కాజీపేటలో జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో ప్రతినెల చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్లు సమీపంలో ఉన్న నిరుపేదలకు నిలువ నీడ లేకుండా ఉన్న వారికి ఆహారపొట్లాలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై నిరుపేదలకు హార పొట్లాలు అందించారు. ప్రతి నెల జీసస్ ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియదాసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో చేయుచున్నాము పేదల ఆకలి తీర్చడానికి నజరేయుడైన ఏసుక్రీస్తు బోధనలను విని మరియదాసు దాతల సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయం అని పసునూరి మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరయ్య, సెక్రెటరీ క్రిస్టఫర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, మేకల ఉపేందర్, సి పాల్, దేవర శ్రీనివాస్, పాస్టర్ హెూసయ్య, జవాజి నరేందర్ పాత రవీందర్, పొడిశెట్టి జార్జి, తదితరులు పాల్గొని ఆహార పొట్లాలు అందజేశారు.



# ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

- పి యం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** పదవ తరగతి లో 500 మార్కుల పైనా సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించడం జరిగింది 2024–25 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 555 సాధించి జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థి శివశంకర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పూల బొకేతో సన్మానించి స్వీట్స్ తినిపించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.1000 కి పైగా విధ్యార్థులు ఉన్న జిల్లాలోని నాలుగు పెద్ద పాఠశాలల్లో... ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత శాతం (88%) ఎక్కువ కావటం గర్వకారణం .500 కి పైగా మార్కులు సాధించిన ఎక్కువ మంది విద్యార్థులు 13 మంది ఈ పాఠశాలల్లో ఉండడం అభినందనీయం ఈ విద్యార్థులు గద్వాల జిల్లా తో పాటు తల్లిదండ్రులకు మరియు ఉధ్యాయులకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని ఇలాగే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకట నరసయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బి. విష్ణు సార్, యువతి, సవరన్న, టి సి నరసింహులు, సునీత బాయి, శివప్రీయ, మహేందర్,ప్రశాంత్ మరియు మహేష్, మధు పాల్గొనడం జరిగింది.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

- సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన మెండె శ్రీనివాస్



**అక్షరవేదం/గోదావరిఖని: మే05:** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్జీ1 ఆధ్వర్యంలో జిడికె2, 2ఏ ఇంక్లైన్, ఏరియా వర్క్ షాప్ లలో సమ్మె గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు, కార్మికులకు అనుకూలమైన 29 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందని తక్షణమే కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కోల్ ఇండియా ఒప్పందాలు సింగరేణిలో అమలు చేయాలని, తదితర డిమాండ్లతో ఈ నెల 20న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని దేశంలోని కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపునిచ్చాయన్నారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ల పేరుతో నాలుగు కోడ్లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీసుకున్ననిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచే ఉన్న హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, అన్నబోయిన శంకరన్న, పిండం సమ్మయ్య, తాళ్ల శ్రీనివాస్, బూరుల రాములు, జి దుర్గాప్రసాద్, నంది నారాయణ, సంతోష్ కుమార్, బాదే రవి, కే సంతోష్, బొడ్డుపల్లి రవి, బొద్దుల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులను పరిష్కరించాలి: కలెక్టర్ ప్రావీణ్య

**అక్షరవేదం/హనుమకొండ, మే 5 :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం అమలులో ఇటిక్యాల మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

- రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు: జిల్లా కలెక్టర్ బి యం సంతోష్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** భూ సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.సోమవారం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ అజార్ మొహినుద్దీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం , అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన...

- తెనుగు వాడ నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**అక్షర వేదం/పెద్దపెల్లి:** అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగు వాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌లి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్ట మొదటి సారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగణను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన నిరుద్యోగ యువత ను గత పాలకులు విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రింట్ మీడియా నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన జువ్వాడి నరసింగరావు

**అక్షర వేదం/కోరుట్ల మే 5:** మెట్ పల్లి పట్టణంలోనీ జువ్వాడి భవన్లో సోమవారం రోజున మెట్ పల్లి ప్రింట్ మీ డియా టి యు డ బ్ల్యూ జే( ఐ జే యు ) నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కా ర్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వడి నరసిం గరావు ఘనంగా సన్మానించడం జరి గింది.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్ మాట్లాడు తూ విలేకరులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవర్తిగా ఉంటూ ఒక వారధిగా ప్ర జల యొక్క కష్టాలను సమస్యలను ప్ర భుత్వానికి తెలియజేస్తూ న్యాయం జరి గేలా ఆ సమస్యలను తీర్చే విధంగా వా ర్తలు రాయడం జరుగుతున్నది ఈ క్ర మంలో కొన్ని వార్తలు కవర్ చేసే సమ యంలో ఎన్నో ఇబ్బందులకు గురవు తున్న సందర్భాలు ఉన్నాయి అయినా భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసి ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకురావడం వల నే ఎన్నో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయి దీని దృ ష్టిలో పెట్టుకొని మా విలేఖర్లలో చాలా మంది నిరుపేదలు ఉన్నారు వారికి ప్ర భుత్వం తరఫున ఇంటి స్థలాలు మరి యు ఆరోగ్య పాలసీలు తీసుకువచ్చి మా విలేకరులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి న ర్సింగరావు దృష్టికి తేవడం జరిగినది. అ నంతరం నర్సింగరావు మాట్లాడుతూ త ప్పకుండా నా కోరుట్ల నియోజకవర్గం లో స్థల సేకరణ చేసి అర్హులైన విలేకరులం దరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా ప్ర భుత్వ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విలేకరుల సమస్యల ను తీర్చే విధంగా కృషి చేస్తా అని హామీ ఇవ్వడం జరిగినది.అలాగే కొందరు యూ ట్యూబర్లు తప్పుడు వార్తలను ప్రచారం చేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధం గా ప్రయత్నిస్తున్న వారిని హెచ్చరిస్తూ ప్ర జలకు



ప్రభుత్వానికి ఉపయోగపడే వా ర్తలు ప్రచారం చెయ్యాలి తెలంగాణ రా ష్ట్రంలో మా ప్రజాపాలన ప్రభుత్వం అ భివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి చేస్తున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను ప్రజల దృష్టికి తీసుకుపోయి ప్రజ లకు న్యాయం జరిగేలా ప్రజలకు అభి వృద్ధి ఫలాలు అందేలా రేషన్ కార్డులు ఇ వ్వకుండా పేర్లు చేర్పించడం చేయకుండా గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పె ట్టడం జరిగినది. ఇప్పుడు మా ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తూ కొ త్తగా పేర్లు చేర్పించడం జరిగింది.భారత దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రే షన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం ఇవ్వడం జరుగుతు న్నది అలాగే నిరుద్యోగ యువకులకు రా జీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి పొం దే విధంగా గొప్ప కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగింది.ఇలా ఎన్నో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టడం జరిగింది ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి కార్య క్రమాలను ప్రజల దృష్టికి తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్క పాత్రికేయుడు సహక రించాలని జువ్వడి నర్సింగరావు కోరడం జరిగినది.అనంతరం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్



మీడియా నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇం చార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్ పల్లి ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సం జీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీ మ్ ,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉ పాధ్యక్షులు జంగం విజయ్ ,సాజిద్ పా షా,కోశాధికారి ఎస్.కె మక్సుద్, ఆర్గనై జింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్, కార్య వర్గ సభ్యులు బాశెట్టి హరీష్ ,మహ మ్మ ద్ అఫ్రోజ్ ,పోనగాని మహేందర్, ఆదిల్ పాషా ,ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్,సిద్ధికి హుస్సేన్, సిరి కొండ విజయసాగర్ లను ఘనంగా స న్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మె ట్ పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరె డ్డి తిరుపతిరెడ్డి మెట్ పల్లి పట్టణ యు వజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి భూమేష్ బుర్ర మహేందర్ గౌడ్ బత్తుల భరత్ త దితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగారును వెంటనే ఆపాలి

**•ఎల్కూర్ రంగన్న సామాజిక సేవకుడి (బిజిఅర్) విన్నపం**

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా వాల్మీకి భవనంలో ప్రజా సంఘాల కుల సంఘాల పౌర హక్కుల సంఘాల మహిళ సంఘాల ఆయా పార్టీల మరియు అఖిలపక్ష కమిటీ తరపున నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం వందమందితో విజయవంతం. నా భారత దేశ ప్రజలారా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగారును ప్రతి ఒక్కరు ఖండించండి.ఒక జంతువును చంపితే భారతదేశం అంతా ఖండిస్తున్నాం.ఒక చెట్టును నరికితే చట్టపరంగా శిక్షించమని డిమాండ్ చేస్తున్నాం.ఇతర దేశ ఉగ్రవాదులు మన దేశ పౌరులను చంపితే అలా చంపడం వాళ్ళ ప్రాణాలు తీయడం గోరాతి ఘోరమని మన దేశమంతటా మనమంతా ఖండిస్తున్నాం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాం.మరి నక్సలైట్లవి ప్రాణాలు కావా సాటి మనుషులను చంపడం చంపించడం కేంద్ర ప్రభుత్వానిది తప్పు కాదా.అసలు ఎందుకు అడవులలో ఉండే నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం చంపుతుందని నా భారత దేశ ప్రజలంతా కూడా ఒకసారి నెమరు వేయాల్సిన సందర్భం నేడు.నక్సలైట్లను చంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారు.ఏదైనా సమస్య ఉంటే శాంతి చర్చలకు పిలిచి నక్సల్తో గిరిజనులతో చర్చలు జరిపి శాంతియుతంగా ఈ సమాజాన్ని ఉంచే ఆలోచన పరిజ్ఞానం కేంద్ర ప్రభుత్వానికి లేదా?ఏదైనా మావోయిస్టుల తప్పు ఉంటే చట్టప్రకారంగా శిక్షించి జైల్లో పెట్టి వాళ్లను మార్చి జనజీవన స్రవంతిలో కలిపి వాళ్లను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దే నైతిక హక్కు కేంద్ర ప్రభుత్వాలకు లేదా?జోగులాంబ గద్వాల జిల్లాలో రాజుల కాలం నాటి బావులను కబ్జాలు చేస్తున్న వారికి కగారు వర్తించదా?జోగులాంబ గద్వాల జిల్లాలో ఉండవల్లి మండలంలో టి ఆర్ ఎస్ పార్టీ తరపున పూర్వం ఎమ్మెల్యేగా%ఉ%మంత్రిగా




నియమితుడైన ఓ వ్యక్తి వందల ఎకరాలు కృష్ణా నది పొడవున ప్రభుత్వ ఆస్తిని స్వాహ చేశాడు ఈయనకి కగారు వర్తించదా?రాజకీయ నాయకులు చేసిన అవినీతి బయటపడకూడదని ప్రభుత్వ కార్యాలయాలను మంటల్లో కాల్చివేశారు ఇలాంటి వారిని ఎన్కౌంటర్ చేస్తే తప్పేముంది అని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా?ఎంతో మంది రాజకీయ నాయకులు ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేసుకుంటున్నారు వీరందరికీ కగారు వర్తించదా?అవినీతిపరులపై కగార్ ఆపరేషన్ చేయడం కేంద్ర ప్రభుత్వానికి చేతకాదా?ముఖ్య గమనిక:-అసలు నక్సలైట్ అంటే ఎవరు?ఒక సాధారణ మనిషి నక్సలైట్ గా మారాల్సిన అవసరం ఏం ఉంటుంది?భార్యా పిల్లల్ని తల్లిదండ్రులను పుట్టిన ఊరునీ పుట్టిన ప్రాంతాన్ని తన మనసు విరిగి లింగ బేధం అని ఆలోచించకుండా అడవు బాటలకు దండకారణ్యంలోకి వెళ్లాల్సిన అవసరం ఆ మావోయిస్టు అనే మనిషికి ఆ ఆలోచన ఎందుకు వచ్చి ఉంటది?ఆ నక్సలైట్ ఆ మావోయిస్టు అనే మనిషి మనలాంటి మనిషే కదా!నేడు సమాజంలో పెరుగుతున్న అవినీతిని చూసి అవినీతికి పాల్పడుతున్న పాలకులను చూసి ప్రభుత్వాలను చూసి బీద ప్రజలకు సాటి మనుషులకు సమన్యాయం చేయని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడని రాజకీయ పాలకులను చూసి ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని పాలకులను చూసి ప్రభుత్వ అధికారులను చూసి చట్ట ప్రకారంగా అయినా, పాలకుల ప్రకారంగా అయినా పెద్దల సమక్షంలో అయినా సరైన న్యాయం జరగనప్పుడు సరైన న్యాయం చేయనప్పుడు పాలకుల మీద నమ్మకం లేక ప్రభుత్వాల మీద నమ్మకం లేక చట్టం మీద నమ్మకం లేక న్యాయ దేవత మీద నమ్మకం లేక గ్రామ పెద్దల మీద నమ్మకం లేక తనకు తన లాంటి వ్యక్తులకు న్యాయం జరగడం లేదు దీనికి అంతటా ఒకే దారి అంటూ ఓ మనిషి తన మనసును తనను తాను చంపుకొని అడవి బాట పడుతూ దండకారణ్యంలోకి వెళుతూ తనను తాను చంపుకొని మెడలో తుపాకి వేసుకొని ఎవరైతే అవినీతి చేస్తుంటారో ఎవరైతే మానవ హక్కులను కాల దొక్కుతూ మహిళలపై ఆరాచకాలు దౌర్జన్యాలు దోపిడీలు చేస్తుంటారో అలాంటి వాళ్లను ఎదిరించడానికే - బెదిరించడానికే తన భుజం మీద తుపాకీ మోస్తూ దండకారన్యములో ఉరుమనక మెరుపనక, చలి అనక వాననక, ఎండనక ఇలా అడవిలో సుఖం లేని ప్రజల కోసం ప్రభుత్వ ఆస్తిని కాపాడడం కోసం ఓ కొత్త జన్మ ఎత్తే వాడే నక్సలైట్. ఇలాంటి వాళ్ళను చంపడం వెనుకౌంటర్ చేయడం ఎంత వరకు సమంజసం నా భారత దేశ ప్రజలారా.రాజ్యాంగ విరుద్ధంగా ఓ మనిషి నక్సలైట్ గా మారడం తప్పయితే - రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రజలకు వ్యతిరేకంగా స్వార్థపూరితంగా ఒక రాజకీయ నాయకుడు మనలో ఉండడం ఎదగడం ఎంతవరకు సమంజసం

# మంథని పట్టణ ఆటో జేఏసీ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టిన కార్మికులు



**అక్షర వేద/మంథని:మే5:** ఆటో కార్మికుల హక్కుల సాధనకై ఆటో జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తూ సోమవారం రోజున మంథనిలో అంబేద్కర్ చౌక్ నుండి పాత పెట్రోల్ బంక్ వరకు జేఏస్సి ఆధ్వర్యంలో ఆటో రథయాత్ర చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీబస్సు పథకం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు అధికారం చేజిక్కుకోవడానికి అనేక హామీలు ఇచ్చింది.ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగుతుందని భావించి,ఆటో రిక్షా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చి ఆ వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకాన్ని అధికారికంగా ప్రారంభించింది.ఈ పథకానికి మేము విరుద్ధమని అంటలేము.కాకపోతే మహాలక్ష్మి పథకానికి ఎలాంటి నియమ,నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వేల కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు.ఫ్రీ బస్సు పథకం పెట్టింది పేదల కోసమని పుట్టింటికి,దైవదర్శనాలకు ఉచితంగా వెళ్లి రావడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు.కానీ ఈ పథకం ఎక్కువగా లబ్ధి చేకూరేది ఆర్టీసీ బస్సుల్లో నిరంతరం ప్రయాణం చేసేది గవర్నమెంట్ ఉద్యోగులు,సరదాగా కాలక్షేపానికి తిరిగే మహాలక్ష్ములు ఎక్కువయ్యారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో ఎక్కే ప్రయాణికులే కరువయ్యారు.కొన్ని సంవత్సరాల నుండి ఆటోని జీవనాధారంగా ఎంచుకొని ఫైనాన్స్ కంపెనీలో లక్షలు పెట్టి ఆటోలు కొనుగోలు చేసి కిస్తీలు చెల్లించే స్తోమత లేక,పిల్లల చదువులకు ఫీజులు కట్టలేని స్థితికి వచ్చి ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.పూట గడవక మనోవేదనకు గురై ఇప్పటికీ 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదవానికి లబ్ధి చేకూర్చే ఆశాజనకమైన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో ఈ ఆటో డ్రైవర్ల సమస్య తీవ్రతరమయ్యే పరిస్థితి రాకముందే ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వము చొరవ చూపి మాకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి మంథని అశోక్,నియోజకవర్గ ఇన్చార్జ్ గడిపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంజర్ల రమేష్, ముఖ్య సలహాదారు రేపాక శంకర్, ప్రధాన కార్యదర్శి తుంగల రాజు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..





## బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

**- 30000 రూపాయల మద్యం స్వాధీనం**

**అక్షర వేదం/గంగాధర, మే 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని అన్ని బెల్ట్ షాపులపై ఆదివారం సాయంత్రం కాలంలో గంగాధర్ పీఎస్ ఇంచార్జిగా ఉన్న ఎస్ హెచ్ ఓ పి ఎస్ ఐ . స్వాతి మరియూ పోలీస్ సిబ్బంది కలిసి అక్రమంగా బెల్ట్ షాపులు నడుపుతున్న షాపు ల పై తనిఖీ చేసి దార్ల రాజేశం షాపు లో అందదా 24 లీటర్లు, అఖిల చికెన్ సెంటర్ అందదా 18లీటర్లు , కిషన్ షాపు అందదా 7 లీటర్లు , అనుపమ చికెన్ సెంటర్ 23లీటర్లు , హిమ్మత్ నగర్ లో నీ నారాయణ షాపులో అందదా 12లీటర్లు మొత్తం 82 లీటర్లు మొత్తం అందదా విలువ 30,000/- పట్టుకోవడం జరిగింది. వారిపై కేసు నమోదు చెయ్యడం జరిగింది అని ఎస్ హెచ్ ఓ మేడమ్ పెలిపారు .

## సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు



**అక్షర వేదం/గంగాధర, మే 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధరలో పీఎస్ ఇంచార్జిగా ఉన్న ఎస్ హెచ్ ఓ పి ఎస్ ఐ మేడం స్వాతి మరియూ పోలీస్ సిబ్బంది కలిసి గంగాధర లోని వెంకట యపల్లి, మధుర నగర్ లో సైబర్ క్రైమ్, గంజాయి, CC కెమెరా, దొంగతనల పై అవగాహన కల్పించడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం



**అక్షర వేదం/గంగాధర, మే 5:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర్‌లోని లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని వివేకానంద హై స్కూల్లో రేఖాసాగర్ సంతాన సాఫల్య కేంద్రం హాస్పిటల్ కరీంనగర్ వారి నేతృత్వంలో డాక్టర్ కె. రేఖా రాణి గారిచే ఉచితంగా పిల్లలు కాని పెళ్లయిన దంపతులకు కౌన్సెలింగ్ మరియు ఫ్రీగా మెడిసిన్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ శ్రీరామ్ శ్రవణ్, ప్రధాన కార్యదర్శి లయన్ పోలు సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ లయన్ గుడి అనంతరెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు లయన్ ఉడుత శ్రీనివాస,లయన్ ఆళ్ళ విజేందర్ రెడ్డి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగరంలోని డంపింగ్ యార్డ్ సమస్య తీర్చాలి: సిపిఐ

**అక్షర వేదం/కరీంనగర్ టౌన్, మే 05:** నగర శివారులోని డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. డంపింగ్ యార్డ్ వల్ల నగరంలో పొగ వ్యాప్తి చెంది ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ తో అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. డంపింగ్ యార్డ్ సమస్య తీర్చకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పేర్కొన్నారు.



# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించననున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ-సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చీనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# రామయణ మూవీపై సీఎం ఫడ్నవీస్ ప్రశంసలు

బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటు న్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను




నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించు కున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.



# శుభం ఓ మంచి మూవీ...ఆదరించండి



**- నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమంత కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు-న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నారు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకున్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసింది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.